ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :175 సోమవారం ఏప్రిల్ 20 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# సిద్దిపేటలో...
# తైక్వాండో కలర్ బెల్టు ప్రమోషన్ టెస్ట్ ఘనంగా




- బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలర్ బెల్ట్ మెమొంటోస్,ధృవీకరణ పత్రాలు అందజేశారు.
- తైక్వాండో నేర్చుకోవడం ద్వారా శారీరక దృఢత్వం,మేధాశక్తి ,ఆత్మ రక్షణకు,మానసికంగా ధైర్యాన్నిస్తుంది.
- స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ విద్య అవకాశాలు.



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట, ఏప్రిల్ 20:సిద్దిపేట: ఐఎంఏ హాల్లో సిద్దిపేట జిల్లా తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్టు ప్రమోషన్ టెస్ట్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తైక్వాండో జిల్లా అధ్యక్షులు శ్రీ వేలేటి రాధాకృష్ణ శర్మ ,ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ , రూరల్ సీఐ శ్రీను,డాక్టర్ అయోధ్య రెడ్డి,పాల్గొని బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన









విద్యార్థులకు కలర్ బెల్ట్స్, మెమొంటోస్,ధృవీకరణ పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా రాధాకృష్ణ శర్మ , మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవడం ద్వారా శారీరక దృఢత్వం,మేధాశక్తి పెరుగుతుందని అలానే ఆత్మ రక్షణకు

ఉపయోగపడుతుందని అన్నారు సే శ్రీను మాట్లాడుతూ ఈరోజుల్లో తైక్వాండో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని మానసికంగా ధైర్యాన్నిస్తుందని జాతీయస్థాయిలో సిద్దిపేట విద్యార్థులు పథకాలు సాధించాలని అన్నారు, రామ్మోహన్, అయోధ్య రెడ్డి మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవడం ద్వారా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ విద్య అవకాశాలు ఉంటాయని తైక్వాండతో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు అని బెల్ట్ ఎగ్జామ్ ఆర్గనైజర్, సిద్దిపేట జిల్లా తైక్వాండో కార్యదర్శి రాసకొండ శ్రీనివాస్ తెలిపారు కార్యక్రమంలో 70 మంది విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు సీనియర్ తైక్వాండో క్రీడాకారులు శివ మరియు పర్మాన్, వరుణ్ రాజ్, శ్రీ వేద, విజ్ఞ శ్రీ, సుధామ్స్, నిశాంత్ పాల్గొన్నారు.మీ రాచకొండ శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా తైక్యకొండో కార్యదర్శి.

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :175 సోమవారం ఏప్రిల్ 20 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## వేగం కంటే ప్రాణం విలువైనది

**-రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ప్రారంభం**
**-ములుగులో 'అరైవ్ అలైవ్' ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం**
**-ట్రాఫిక్ నియమాలు పాటించాలని పిలుపు**
**-ప్రాణ నష్టాలపై ఆందోళన వ్యక్తం**







ములుగు, ఏప్రిల్ 19 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' పేరుతో విస్తృత కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించే 'అరైవ్ అలైవ్' ప్రత్యేక డ్రైవ్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ములుగు జిల్లా మేడారం జంగాలపల్లిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు ఎమ్మెల్యేలు, మున్సిపల్ ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు. రోడ్డు భద్రతా ఉత్సవాలను జెండా ఊపి ప్రారంభించిన అనంతరం, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ డ్రైవ్ ద్వారా వాహనదారుల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "వేగం కన్నా ప్రాణం చాలా విలువైనది" అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే ముఖ్యమని, జీవితం కంటే విలువైనది మరేదీ లేదని చెప్పారు. రాష్ట్రంలో రోజుకు సగటున 20 మంది, సంవత్సరానికి సుమారు 7500 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఈ సంఖ్య సుమారు 1 లక్ష 50 వేల వరకు ఉంటోందని వివరించారు. ప్రమాదాల్లో మరణించేవారితో పాటు గాయపడే వారు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబాలు చెల్లాచెదురవుతున్నాయని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీటుబెల్ట్ పెట్టుకోకపోవడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ఈ అలవాట్లను పూర్తిగా మానుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా కాపాడాలని సూచించారు. రోడ్డు భద్రత అనేది వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత కూడా అని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి వాహనదారు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సురక్షిత ప్రయాణం ద్వారా ప్రతి కుటుంబం సంతోషంగా ఉండేలా అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు.

## తెలంగాణ జాగృతిలోకి రాథోడ్ బాపురావు చేరిక



**●కండువా కప్పి స్వాగతం పలికిన కవిత**
**●కొత్త పార్టీపై ఆసక్తి పెరుగుతోందని వ్యాఖ్యలు**
**●ఉద్యమకారులు ఏకం కావాలని పిలుపు**

హైదరాబాద్, ఏప్రిల్ 19 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును జాగృతిలోకి ఆహ్వానించారు. కండువా కప్పి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొనగా, కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి నాయకులు కొత్త రాజకీయ వేదికలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 2006లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వారం రోజుల పాటు ప్రజలతో కలిసి వైద్య శిబిరాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఉద్యమ సమయంలో ప్రజలతో కలిసిన అనుభవం తనకు ఎంతో ప్రేరణనిచ్చిందని అన్నారు. రాథోడ్ బాపురావు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకుడని కవిత పేర్కొన్నారు. ఉద్యోగాన్ని వదిలి ఉద్యమంలో పాల్గొని, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలవడం ఆయన సేవలకు నిదర్శనమని తెలిపారు. జాగృతి ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన ఇప్పుడు కొత్త రాజకీయ దిశగా అడుగులు వేయడం సంతోషకరమని అన్నారు. తెలంగాణలో ఉన్న ఉద్యమకారులు ఇప్పుడు కొత్త రాజకీయ వేదిక వైపు చూస్తున్నారని కవిత అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ వేదికకు మంచి ఆదరణ లభిస్తుందని చెప్పారు. గతంలో తెలంగాణ సాధన కోసం ఏకమై పనిచేసినట్లే, ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కూడా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఇక రాథోడ్ బాపురావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మంచి రోజులు వస్తాయని నమ్మి ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజాసేవలోకి వచ్చినట్లు తెలిపారు. కవిత ఇచ్చిన ప్రోత్సాహంతోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టానని చెప్పారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా, తర్వాత తగిన ప్రాధాన్యత దక్కలేదని తెలిపారు. ఇప్పుడిక కవిత నాయకత్వంలో కొత్త రాజకీయ వేదికలో చేరబోతున్నానని ఆయన ప్రకటించారు. తెలంగాణకు మహిళా ముఖ్యమంత్రి కావాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. త్వరలో పెద్ద సభ ఏర్పాటు చేసి మరింత మంది కార్యకర్తలను ఈ వేదికలో చేర్పించనున్నట్లు వెల్లడించారు.

## సింహాచలం చందనోత్సవానికి విస్తృత ఏర్పాట్లు



**-భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి**
**-రెండు లక్షల మంది భక్తుల రాకకు అంచనా**
**-భద్రత, వైద్య సదుపాయాలపై కట్టుదిట్టమైన చర్యలు**
**-ప్రత్యేక పర్యవేక్షణతో సాఫీ దర్శనాలు లక్ష్యం**
**-రాష్ట్ర మంత్రి వంగలపూడి అనిత**

విశాఖపట్నం, ఏప్రిల్ 19 (మనప్రజాప్రతినిధి): విశాఖపట్నంలోని సింహాచలం దేవస్థానంలో జరగనున్న చందనోత్సవం సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు రాష్ట్ర మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రేపటి కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను ఆమె స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులు, పోలీసులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ ఏడాది సుమారు రెండు లక్షల మంది భక్తులు స్వామివారి దర్శనానికి తరలివస్తారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ దర్శనాలు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. భక్తుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు, తాగునీరు, మజ్జిగ పంపిణీకి చర్యలు తీసుకున్నారు. వేడి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విశ్రాంతి కేంద్రాలు కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు

2

## హజ్ యాత్రకు రెండో బృందం రవాణా



**-విజయవాడ నుంచి 177 మంది బయల్దేరారు**
**-మంత్రివర్యుల చేతుల మీదుగా జెండా ఊపి వీడ్కోలు**
**-రెండు విడతల్లో 333 మంది యాత్రికుల ప్రయాణం**
**-యాత్రికుల సౌకర్యాలకు ప్రత్యేక ఏర్పాట్లు**

విజయవాడ, ఏప్రిల్ 19 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ నుంచి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే రెండో మరియు చివరి బృందం ఆదివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సౌదీ అరేబియాకు బయల్దేరింది. రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ ఈ బృందానికి జెండా ఊపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విడతలో మొత్తం 177 మంది యాత్రికులు హజ్ యాత్రకు పయనమయ్యారు. శనివారం తొలి విడతలో 156 మంది యాత్రికులు బయల్దేరగా, రెండు విడతల్లో కలిపి మొత్తం 333 మంది విజయవాడ నుంచి ప్రయాణం ప్రారంభించారు. యాత్రికుల సౌకర్యార్థం విజయవాడలోని ఎస్ఎం కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక హజ్ క్యాంపు నుంచి వీరంతా విమానాశ్రయానికి చేరుకున్నారు. యాత్ర సాఫల్యంగా, ప్రశాంతంగా సాగాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూఖ్

2

## అన్న క్యాంటీన్లకు భారీ విరాళం



**-పేదల కడుపు నింపే సేవకు భువనేశ్వరి మద్దతు**
**-చంద్రబాబు జన్మదినం సందర్భంగా రూ.76 లక్షల విరాళం**
**-రాష్ట్రవ్యాప్తంగా 269 క్యాంటీన్లలో ఉచిత భోజనం**
**-అన్నదానం మహోన్నత సేవగా కొనియాడిన నేతలు**

అమరావతి, ఏప్రిల్ 19 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న అన్న క్యాంటీన్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్ధాంగి నారా భువనేశ్వరి భారీ విరాళాన్ని ప్రకటించారు. రేపు (ఏప్రిల్ 20) ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని రూ.76 లక్షలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ విరాళంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 269 అన్న క్యాంటీన్లలో పేదలకు ఉచితంగా భోజనం అందించనున్నారు. శనివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో అన్న క్యాంటీన్ సీఈవోకు చెక్కును భువనేశ్వరి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, లక్షలాది పేదల కడుపు

2

# సింహాచలం చందనోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

మెదటి పేజీ తరువాయి



తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారు. వాహనాల రాకపోకలను సక్రమంగా నియంత్రించేందుకు ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేస్తున్నారు. అవసరమైతే అత్యవసర సేవల బృందాలు వెంటనే స్పందించేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. భద్రతా పరంగా కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఆధునిక సాంకేతిక పద్ధతులతో పర్యవేక్షణ కొనసాగిస్తూ, ప్రతి క్షణం పరిస్థితిని గమనించే విధంగా నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. తెల్లవారుజామున 3 గంటల నుంచే భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంత్రి వెల్లడించారు. భక్తులు శాంతియుతంగా, క్రమశిక్షణతో దర్శనానికి సహకరించాలని కోరారు. ఈ చందనోత్సవం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

# హజ్ యాత్రకు రెండో బృందం రవాణా

మెదటి పేజీ తరువాయి



మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యాత్రికుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు ఘనంగా చేసినట్లు తెలిపారు. ముస్లింల సంక్షేమం, వారి పవిత్ర యాత్రలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి స్థలం కేటాయించగా, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. సౌదీ అరేబియాలో ఎండల తీవ్రత దృష్ట్యా యాత్రికులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. సమయపాలన పాటించడంతో పాటు వసతి కేంద్రాల్లో గ్యాస్ స్టవ్ వినియోగ నిబంధనలను తప్పక అనుసరించాలని తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచి మొత్తం 2,005 మంది హజ్ యాత్రకు వెళ్తుండగా, మిగిలిన వారు హైదరాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లకు భారీ విరాళం

మెదటి పేజీ తరువాయి



నింపే ఈ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. కేవలం రూ.5కు పరిశుభ్రమైన వాతావరణంలో గౌరవంగా భోజనం అందించడం అభినందనీయమని తెలిపారు. రోజువారీ కూలీలు, నిరుపేదలు ఈ పథకం ద్వారా విశేషంగా లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కన్నా మించిన సంతృప్తి లేదని ఆమె అన్నారు. తాను పలు సందర్భాల్లో అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు కలిగిన అనుభూతిని గుర్తుచేసుకున్నారు. తమ మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా గత 12 ఏళ్లుగా తిరుమల అన్నప్రసాదానికి ప్రతి ఏడాది రూ.44 లక్షలు విరాళంగా ఇస్తున్న విషయాన్ని వెల్లడించారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ఈ విరాళం ఇవ్వడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ఇక ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ, అన్నదానాన్ని ఒక గొప్ప యజ్ఞంగా కొనసాగిస్తున్నామని చెప్పారు. తిరుమలలో భక్తుల సహకారంతో దశాబ్దాలుగా జరుగుతున్న అన్నదానాన్ని ఆదర్శంగా తీసుకుని అన్న క్యాంటీన్ల సేవలను మరింత విస్తరించాలని అన్నారు. ప్రజలు పుట్టినరోజులు, పెళ్లిరోజులు వంటి ప్రత్యేక సందర్భాల్లో విరాళాలు అందించి ఈ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# భారత్-శ్రీలంక సంబంధాలకు కొత్త ఊపిరి

-ఉపరాష్ట్రపతి పర్యటనలో కీలక చర్చలు
-శ్రీలంక ప్రధానితో ఉపరాష్ట్రపతి భేటీ
-సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తుచేసుకున్న నేతలు
-ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చ



కొలంబో, ఏప్రిల్ 19 (మనప్రజాప్రతినిధి): శ్రీలంక పర్యటనలో ఉన్న భారత ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్కు శ్రీలంక ప్రధానమంత్రి హరిణి అమరసూర్య ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు భేటీ అయి రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఊపిరినిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ సమావేశంలో భారత్‌శ్రీలంక మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక అనుబంధాలను నేతలు గుర్తుచేసుకున్నారు. రెండు దేశాల మధ్య శతాబ్దాలుగా కొనసాగుతున్న సంబంధాలు ప్రజల మధ్య బలమైన అనుబంధానికి దారితీశాయని పేర్కొన్నారు. ఈ వారసత్వాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఇద్దరూ నొక్కిచెప్పారు. ప్రజల మధ్య సంబంధాలను మరింతగా పెంపొందించడం ద్వైపాక్షిక సంబంధాలకు కీలకమని నేతలు అభిప్రాయపడ్డారు. విద్య, సంస్కృతి, పర్యాటకం వంటి రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకోవాలని సూచించారు. ప్రజల మధ్య పరస్పర అవగాహన పెరిగితే రెండు దేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని తెలిపారు. ఇక ఆర్థిక, వాణిజ్య రంగాల్లో కూడా సహకారాన్ని విస్తరించాల్సిన అవసరాన్ని చర్చించారు. పెట్టుబడులు, వ్యాపార అవకాశాలను పెంచడం ద్వారా రెండు దేశాల అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించారు. పరస్పర సహకారంతో ప్రాంతీయ స్థిరత్వాన్ని కాపాడాలని నేతలు భావించారు. ఈ భేటీ సందర్భంగా భద్రత, సముద్ర సహకారం వంటి అంశాలపై కూడా చర్చలు జరిగాయి. సముద్ర భద్రతను బలోపేతం చేయడం, అక్రమ కార్యకలాపాలను అరికట్టడం కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించారు. ప్రాంతీయ శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి కృషి చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. మొత్తానికి ఈ పర్యటన భారత్‌శ్రీలంక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలకంగా మారనుందని భావిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలు కొనసాగుతూ రెండు దేశాల మధ్య అనుబంధాన్ని మరింతగా పెంచుతాయని అధికారులు పేర్కొన్నారు.

# ఢిల్లీ ఎలక్ట్రిక్ విధానం....

-పెట్రోల్ బైక్‌లకు గుడ్‌బై చెప్పే దిశగా కీలక నిర్ణయం
-2028 నుంచి కొత్త పెట్రోల్ ద్విచక్ర వాహనాలకు నో
-ఎలక్ట్రిక్ వాహనాలకు భారీ ప్రోత్సాహకాలు
-కాలుష్య నియంత్రణే ప్రధాన లక్ష్యం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (మనప్రజాప్రతినిధి): దేశ రాజధాని న్యూఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయానికి సిద్ధమైంది. 'ఢిల్లీ ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 2026-2030' ముసాయిదా ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో పెట్రోల్ ద్విచక్ర వాహనాల అమ్మకాలను పూర్తిగా నిలిపివేసి, ఎలక్ట్రిక్ వాహనాలకే అనుమతి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ముసాయిదా ప్రకారం, 2028 ఏప్రిల్ 1 నుంచి కొత్తగా పెట్రోల్ లేదా సిఎన్జి బైక్‌లు, స్కూటర్ల రిజిస్ట్రేషన్లు నిలిపివేయబడతాయి. ఆ తర్వాత మార్కెట్లోకి వచ్చే ద్విచక్ర వాహనాలు పూర్తిగా ఎలక్ట్రిక్ రూపంలో ఉండాలి. అలాగే 2027 జనవరి 1 నుంచి ఆటో రిక్షాల రిజిస్ట్రేషన్ కూడా ఎలక్ట్రిక్ వాహనాలకే పరిమితం కానుంది. అయితే ఇప్పటికే ఉన్న పెట్రోల్ వాహనాలపై తక్షణ నిషేధం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వెనుక ప్రధాన కారణం ఢిల్లీలో పెరుగుతున్న కాలుష్యం. నగరంలోని మొత్తం వాహనాల్లో సుమారు 67 శాతం ద్విచక్ర వాహనాలే ఉండటం, వాటి నుంచి వెలువడే కాలుష్యం అధికంగా ఉండటంతో ప్రభుత్వం ముందుగా ఈ విభాగాన్ని ఎలక్ట్రిక్ వైపు మళ్లించాలని భావిస్తోంది. శీతాకాలంలో గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోవడం కూడా ఈ నిర్ణయానికి దారితీసింది. ప్రజలను ఎలక్ట్రిక్ వాహనాల వైపు ఆకర్షించేందుకు ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలను ప్రకటించింది. బ్యాటరీ సామర్థ్యాన్ని బట్టి సబ్సిడీలు, ఎలక్ట్రిక్ కార్లపై రూ.1 లక్ష వరకు రాయితీ, రోడ్డు పన్ను మరియు రిజిస్ట్రేషన్ ఫీజులపై పూర్తి మినహాయింపు వంటి ప్రయోజనాలు అందించనుంది. పాత వాహనాలను స్క్రాప్ చేసే వారికి కూడా రూ.10 వేల నుంచి రూ.1 లక్ష వరకు ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. ఇక మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. ఆధ్వర్యంలో నగరం అంతటా చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి వాహన డీలర్ వద్ద చార్జింగ్ పాయింట్లు తప్పనిసరిగా ఉండాలని నిబంధన విధించారు. పాత బ్యాటరీల వల్ల కాలుష్యం పెరగకుండా రీసైక్లింగ్ యూనిట్లను కూడా ఏర్పాటు చేయాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ నిర్ణయం పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు. నగరంలో శుభ్రమైన గాలి అందించాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడం తప్పనిసరి అని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# తమిళనాడులో ఘోర పేలుడు

-బాణసంచా కర్మాగారంలో 18 మంది మృతి
-విరుదునగర్‌లో విషాదం భవనం ధ్వంసం
-శిథిలాల కింద చిక్కుకున్నవారిపై అనుమానం
-అగ్నిమాపక సిబ్బంది రక్షణ చర్యలు వేగవంతం



విరుదునగర్, ఏప్రిల్ 19 (మనప్రజాప్రతినిధి): తమిళనాడులోని విరుదునగర్ జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ పేలుడు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనలో కనీసం 18 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ధృవీకరించారు. మరో 9 మంది తీవ్రంగా గాయపడగా, వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో కర్మాగారం భవనం పూర్తిగా ధ్వంసమైంది. సంఘటనా స్థలంలో మంటలు భారీగా ఎగిసిపడుతుండటంతో పరిస్థితి అదుపులోకి రావడానికి కొంత సమయం పట్టింది. శిథిలాల కింద ఇంకా పలువురు చిక్కుకుని ఉండవచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పే పనిలో నిమగ్నమయ్యారు. రెస్క్యూ బృందాలు శిథిలాలను తొలగిస్తూ చిక్కుకున్నవారిని బయటకు తీసే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. ఘటనాస్థలంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటనకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. భద్రతా నిబంధనలు పాటించడంలో లోపాలున్నాయా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.



# డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీ నిరసన

-సిర్పపల్లిలో మల్లన్న పట్నాలు
-మల్లన్న దేవాలయం సమీపంలో ఆందోళన
-ప్రజలతో కలిసి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మద్దతు
-కాలుష్యం, ఆరోగ్య సమస్యలపై ఆందోళన



3

# గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికులకు పని కరువు

-ఫీల్డ్ అసిస్టెంట్లు అయోమయంలో,పనుల కేటాయింపుపై స్పష్టత లేకపోవడం.

-పనులపై పర్యవేక్షణ లోపం బిల్లులు, రికార్డులు ఇష్టారీతిలో నిర్వహణ

-కూలీల సంఖ్య తగ్గింపు జాబ్ కార్డుల తొలగింపుపై ఆరోపణలు

-కరువు పని దినాలు ముగిశాయి" అంటూ పనులు నిరాకరణ



మనప్రజాప్రతినిధి// రాయపోల్ ఏప్రిల్ 19):గ్రామాల్లో ఉపాధి హామీ పథకం అమలు విషయంలో అనేక సమస్యలు వెలుగుచూస్తున్నాయి. రాయపోల్ మండల కేంద్రంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో కూలీల సంఖ్యను 100కు పైగా పెంచాలని, పెండింగ్ బిల్లులను త్వరితగతిన పరిష్కరించాలని, పని ప్రదేశాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.అయితే, గతంలో ఉన్న కూలీల సంఖ్య ఎందుకు తగ్గిందో, దానికి గల కారణాలు ఏమిటో ప్రశ్నించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే, ప్రస్తుతానికి పని ప్రదేశాల్లో ఎంతమంది కార్మికులు ఉన్నారు, ఏ పనులు జరుగుతున్నాయి అనే అంశాలపై సరైన సమీక్ష జరగలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పేరుతో అక్రమాలు జరుగుతున్నాయని, ప్రజాధనం దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత నాలుగు నెలల్లో ఎన్ని పనులు పూర్తి అయ్యాయి, ఎంతమంది బిల్లులు విడుదల అయ్యాయి అనే విషయాలను అధికారులు వెల్లడించాలని కోరుతున్నారు.

# డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీ నిరసన

తరువాయి భాగం



హుజురాబాద్, ఏప్రిల్ 19 (మనప్రజాప్రతినిధి): హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో మల్లన్న దేవాలయం సమీపంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీ స్థాయిలో మల్లన్న పట్నాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రజలకు మద్దతు తెలిపారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మల్లన్న దేవాలయం పవిత్రతకు భంగం కలిగే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం అసలు అంగీకరించలేమని స్పష్టం చేశారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదన్నారు. దేవాలయం పరిసర ప్రాంతాల్లో ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టడం ప్రజల విశ్వాసాలకు విరుద్ధమని పేర్కొన్నారు.డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల గ్రామాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. దుర్వాసన, కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. భూగర్భ జలాలు కలుషితం కావడంతో పాటు పంట భూములు దెబ్బతిని రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అలాగే పశువుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, దేవాలయ పవిత్రత అన్నీ ముఖ్యమైనవని పేర్కొన్నారు. ప్రజలకు నష్టం కలిగించే ప్రాజెక్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల సమస్యలపై మాట్లాడటం తన బాధ్యత అని, ఎలాంటి ఒత్తిడులు వచ్చినా వెనక్కి తగ్గబోనని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో మహిళలు, రైతులు, యువకులు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు. డంపింగ్ యార్డ్‌ను తక్షణమే రద్దు చేయాలని నినాదాలు చేశారు. గ్రామస్థులు ఐక్యంగా తమ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# భక్త మార్కండేయ స్వామి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలకు ఆలయం ముస్తాబు



-నేటి నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలు

-అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు..

(రాయపోల్ //మనప్రజాప్రతినిధి ఎప్రిల్ 19):సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గత సంవత్సరం నూతనంగా నిర్మించిన శ్రీ భక్త మార్కండేయ స్వామి ప్రథమ వార్షికోత్సవాలకు ఆలయం ముస్తాబయింది. నేటి నుంచి మూడు రోజులపాటు ప్రథమ వార్షికోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు ఎంతో కష్టపడి గ్రామంలోని దేవుని చెరువు సమీపంలో భక్త మార్కండేయ ఆలయాన్ని నిర్మించారు. వార్షికోత్సవ సందర్భంగా ఆలయాన్ని అందంగా రంగురంగులతో అలంకరించారు. విద్యుత్ దీపాలతో ఆలయం ద్వేదీప్యమానంతో అందంగా అలంకరించారు. రాయపోల్ మండల కేంద్రంలో మార్కండేయ దేవాలయం నిర్మాణం కోసం దాతలు. గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు ఎట్టకేలకు మార్కండేయుడు ఆలయాన్ని నిర్మించారు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలు సందర్భంగా మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొననుంది. ఉత్సవాల్లో భాగంగా 20 సోమవారం గణపతి పూజ. దీపారాధన తో పాటు తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 21న మార్కండేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని. 22న మార్కండేయ స్వామి ఆలయంలో భక్తులు దర్శించుకోని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు అదేరోజు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. కాగా మండల కేంద్రంలో పెద్ద సంవత్సరం నూతనంగా నిర్మించిన భక్త మార్కండేయ స్వామి ఆలయాన్ని నిర్మించి సంవత్సరం సంవత్సరం అవుతున్న సందర్భంగా గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పురోహితులు వెంకటేశ్వర శర్మ పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



మనప్రజాప్రతినిధి//చేగుంట ఏప్రిల్ 19:చేగుంట పట్టణ కేంద్రం లో ఆదివారం నాడు దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, పట్టణ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో చేగుంట గాంధీ చౌరస్తా వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు వారిని నాయకులు మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫీ,వివిధ గ్రామ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, ఎఎంసి డైరెక్టర్లు, వివిధ గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# మహిళా బిల్లుపై విపక్షాల ద్వంద్వ నీతి..



మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్లఏప్రిల్, 19:మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అనుసరిస్తున్న తీరు అత్యంత శోచనీయమని, ఆ పార్టీల ద్వంద్వ నీతిని మహిళా లోకం గమనిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విపక్షాల వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.కుటుంబ పాలన కోసమే కాంగ్రెస్ తాపత్రయందేశవ్యాప్తంగా మహిళలు 33 శాతం రిజర్వేషన్ల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తుంటే, పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టిన తరుణంలో విపక్షాలు వ్యవహరించిన తీరు దురదృష్టకరమని గోపి అన్నారు. "కాంగ్రెస్ పార్టీకి మహిళా సాధికారతపై చిత్తశుద్ధి లేదు. కేవలం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలకే అవకాశాలు రావాలనేది వారి ఆలోచన. సామాన్య మహిళలు చట్టసభల్లోకి వెళ్లడం వారికి ఇష్టం లేదు," అని విమర్శించారు.కేటీఆర్, ఆది శ్రీనివాస్‌లపై ఆగ్రహంసిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ , ఆది శ్రీనివాస్ తమ స్వార్థ రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. పార్లమెంటులో ఒక్క ఎంపీ సభ్యుడు కూడా లేని బీఆర్ఎస్ పార్టీ, బిల్లును వ్యతిరేకించిన వర్గాల్లో చేరడం సిగ్గుచేటన్నారు. రిజర్వేషన్లు అమలైతే తమ రాజకీయ భవిష్యత్తు ఎక్కడ దెబ్బతింటుందో అన్న భయంతోనే వీరు అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు.మోఃడీ నాయకత్వంలో రిజర్వేషన్లు ఖాయంప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఎదురైనా మహిళా బిల్లును ఆపబోదని, 33 శాతం రిజర్వేషన్లను ఖచ్చితంగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను రానున్న రోజుల్లో మహిళలే రాజకీయంగా బొందపెడతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు బరకం లక్ష్మీ నవీన్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండ వర్షిని నరేష్, మెరుగు మంజుల శ్రీనివాస్, ఉరవకొండ లక్ష్మీ రాజు, వేమనపల్లి శోభ, గుర్రం ఆన సూర్య, వేముల వైశాలి, జిల్లా కోశాధికారి రామలింగారెడ్డి, ఆఫీసు ఇన్చార్జి బాగయ్య, వంతడుపుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కపేటలో మహిళ అదృశ్యం" కేసు నమోదు



మనప్రజాప్రతినిది/రాజన్న సిరిసిల్ల ఏప్రిల్ ,19:రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండల పరిధిలోని మల్కపేట గ్రామానికి చెందిన కుతాడి అనిత (19) అనే మహిళ ఆదివారం తెల్లవారుజామున ఇంటి నుండి కనిపించకుండా పోయినట్లు ఎస్ఐ తెలిపారు. వివరాల్లోకి వెళ్తేకుతాడి బాలకిషన్ భార్య అనిత ఈరోజు (ఏప్రిల్ 19న) తెల్లవారుజామున సుమారు 2:30 గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్ళిపోయింది. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో బాధితురాలి భర్త బాలకిషన్ ఫిర్యాదు మేరకు కోనరావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీసుల విజ్ఞప్తిఈమెకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రస్తుతం పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.

# దేశాభివృద్ధికి జనగణనే ప్రాతిపదిక సీపీవో శ్రీనివాసాచారి



మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 19:దేశాభివృద్ధి అనేది జనగణన సర్వే ద్వారా సేకరించిన గణాంకాలపైనే ఆధారపడి ఉంటుందని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి (సీపీవో) శ్రీనివాసాచారి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొదటి విడత 'హౌస్ లిస్టింగ్' శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ఆయన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణా తరగతుల ప్రాముఖ్యతను వివరించారుదేశవ్యాప్తంగా ఈసారి జనగణనను డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని, ఇది పారదర్శకతకు దోహదపడుతుందని తెలిపారు.ప్రజలు తమ వివరాలను తామే నమోదు చేసుకునే 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' విధానాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.సర్వే నిర్వహించాల్సిన తీరుపై రిసోర్స్ పర్సన్లు పాతూరి మహేందర్ రెడ్డి, దోర్నాల భూపాల్ రెడ్డి గణాంక సేకరణ పద్ధతులపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించారు.తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాద్రీ మాట్లాడుతూ.. ప్రస్తుతం వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున, శిక్షణ పొందుతున్న సిబ్బందికి మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీనిపై సీపీవో సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైతే ఏసీ సౌకర్యం ఉన్న జిల్లా గ్రంథాలయంలో తదుపరి శిక్షణ ఏర్పాటు చేసే విషయం పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.ప్రస్తుత శిక్షణ కేంద్రంలో భోజనం, చల్లని నీరు, మజ్జిగతో పాటు కూలర్లు ఏర్పాటు చేయడంపై ఖాద్రీ సంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో రవి, సత్యనారాయణ, హరిప్రసాద్, బిల్ల శ్రీకాంత్, అజయ్, మాలతి, మరియ, శైలజ, శ్రీలత, చంద్రశేఖర్, మధుసూదన్, తిరుపతి, శ్రీనివాస్ మరియు ఇతర గణాంక శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# అకాల వర్షంతో తడిసి ముద్దయిన వడ్లు





మనప్రజాప్రతినిధి//చేగుంట ఏప్రిల్ 19,చేగుంట:చేగుంట మండలంలో ఆదివారం సాయంత్రం 5గంటల నుంచి 6 వరకు కురిసిన మోస్తరు వర్షం రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది.చేగుంట, మక్కారాజ్ పేట్, చందాయిపేట్, పొలంపల్లి, పెద్ద శివనూర్ తో పాటు పలు ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. కొన్ని ప్రాంతాల్లో తూకం వేసిన సంచులు ముద్దయ్యాయి. కుప్పల మీద రక్షణగా టార్పాలిన్లు కప్పినా ఎక్కువగా కురిసిన వాన నీళ్లు వరదగా కుప్పలధాన్యం నీటిలో కొట్టుకుపోయింది. పలు ప్రాంతాల్లోకోతకొచ్చిన వరి పొలాల్లోనే నేలకొరిగి, వడ్లు రాలిపోవడంతో కర్షకుల ఆరుగాలం శ్రమ వర్షార్పణమైంది.మక్కారాజ్ పేట్, చందాయిపేట్ ,గ్రామాల్లో గంటన్నర వరకు వాన రావడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దయింది. చేతికొచ్చిన పంట నీళ్ల పాలవుతుండటంతో రైతులు అందోళన చెందుతున్నారు. తీరా కాంట అయ్యే సమయానికి వరుణుడు కనుకరించకపోవడంతో ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో, కేంద్రాల్లో పంట నష్టపోయిన వారిని ఆదుకోవాలని కోరుతున్నారు

# ఎంతోమంది కార్యకర్తలు పనిచేశారు



మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి:అక్బర్ పేట్ భూంపల్లి మండల్.మండల పరిధిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గజాబింకర్ అశోక్ మీడియాతో మాట్లాడుతూ...ఈ ఫోటోలో కనిపిస్తివున్నవారు. ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ల కాంగ్రెస్ లో సీనన్న గురించి తిరిగిన వాళ్లు ఒక్కరన్న ఇప్పుడు ఉన్నారా ఇప్పుడు సీనియర్ నాయకులు వలన ఉన్నారా ఆనాడు శీనన్న తోటి ఊరుకు ఇద్దరం ముగ్గురం తిరిగిన వ్యక్తులు ఒకరైన కనిపిస్తు రా ఆనాడు శీనన్న గురించి ఎంతోమంది కార్యకర్తలు పనిచేశారు ఆనాడు ధర్నాలు గాని రాక ధర్నాలు గాని శీనన్న గురించి ప్లేసులు గాని శీనన్న గురించి చేసిన వ్యక్తులు ఇప్పుడు వలన ఉన్నారా ఇయ్యాల శీనన్న గురించి కేకులు కట్ చేయడం శీనన్న గురించి ఫ్లెక్స్ లల్లా వేసుకోవడం కానీ ఆనాడు శీనన్న గురించి పక్షులు చేశారా శీనన్న గురించి ఆనాడు పిసిసి రేవంత్ రెడ్డి గారు దుబ్బాక కు మీటింగ్ పెట్టడం జరిగింది ఆనాడు కార్యకర్తలు ఎంతోమంది కృషి వల్ల ఆరోజు ఆ సభను చేయడం జరిగింది ఆనాడు కార్యకర్తలు ఈరోజు ఎటు పోయిరు ఏమి లేదు ఈనాడు శీనన్న పుట్టినరోజు అని కేకులు కట్ చేయడం అది కార్యకర్తలకు సీనియర్ కార్యకర్తలకు అన్యాయం జరుగుతుంది ఆనాడు శీనన్న గురించి ఎంతోమంది ఇద్దరు ముగ్గురు నాయకులు ఏమన్నారు శీనన్నకు తేలేదా శీనన్న గురించి ఎంతో కష్టపడ్డా కార్యకర్తలు ఉన్నారు మనవడు లేకుంటా ఇయ్యాల వీళ్ళు చేస్తుర్రు కొత్త నాయకులు వీళ్లే ఆనాడు శీనన్నను హురూరుకు రాణి వ్యక్తులను

# సాగును పండుగ చేయడమే విప్ ఆది శ్రీనివాస్ లక్ష్యం
## మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



మనప్రజాప్రతినిధి/వేములవాడ, ఏప్రిల్ ,19:రైతాంగం ఆర్థికంగా బలోపేతం కావాలని, వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చాలన్నదే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రధాన ఆశయమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని బాలనగర్‌లో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజుతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యేకు స్పష్టమైన విజన్ ఉందన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సన్న వడ్ల సాగును ప్రోత్సహిస్తూ క్వింటాలుకు ₹500 బోనస్ అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ, తాగునీరు మరియు గోనె సంచుల వంటి అన్ని మౌలిక వసతులను అధికారులు సిద్ధం చేశారు.రైతులకు పెట్టుబడి సాయం అందించే క్రమంలో రేపటి నుండే రెండో విడత 'రైతు భరోసా' నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతాయని పుల్కం రాజు వెల్లడించారు. ఇప్పటికే రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేశామని, ఇప్పుడు రైతు భరోసాతో మరో భరోసా కల్పిస్తున్నామని తెలిపారు."ప్రభుత్వ విప్ హోదాలో ఆది శ్రీనివాస్ గారు రాష్ట్రం నుండి గరిష్టంగా నిధులు తీసుకువస్తూ, నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు మరియు చెరువుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్నామన్నరుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికారపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ సహకార సంఘం అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కర్రోళ్ల అన్నమ్మకు దళిత రత్న అవార్డు ప్రధానం



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ:జనగామ నియోజకవర్గం,భారత రాజ్యాంగం నిర్మాణ కర్త, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లోని అంబేద్కర్ కళ భవనంలో బాబు జగ్జీవన్ రావ్,బిఆర్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ,ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కో చైర్మన్ సుదర్శన్ బాబు,దళిత జర్నలిస్టుల పోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్,చేతుల దళితరత్న,అవార్డును అందుకోవడం జరిగింది. సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటు,దళిత జర్నలిస్టుల పోరంలో దళిత జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ముందుకు వెళ్తున్న సందర్భంగా వారి సేవలను గుర్తించి దళిత రత్న అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని కర్రోళ్ల అన్నమ్మ తెలిపారు.ఈ అవార్డు ద్వారా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు.ఈ అవార్డుకు కృషి చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి, ఉత్సవాల కమిటీ సభ్యులకు,దళిత జర్నలిస్టుల పోరం కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పండుగకు భారీ విరాళం అందించిన... దాత మల్లవరం వెంకటేశ్వరరెడ్డి

**-ఊరును కాపాడుకుంటా...**
**-పండుగకు భక్తితో సహాయం అందిస్తా...**
**-మల్లవరం వెంకటేశ్వర రెడ్డి**



మనప్రజాప్రతినిధి// దినపత్రిక, బచ్చన్నపేట,జనగామ: జనగామ నియోజకవర్గం. బచ్చన్నపేట మండలం, బోన కొల్లూరు గ్రామంలో అత్యంత వైభవంగా జరగబోతున్న బొడ్రాయి పండుగ (పునః ప్రతిష్టాపన మహోత్సవం నిమిత్తం (1,00,000/-)అక్షరాలా లక్ష రూపాయలు విరాళంగా గ్రామ ఆత్మబంధువు, దాతృత్వానికి మారు పేరు ప్రముఖ దాత మల్లవరం వెంకటేశ్వర రెడ్డి,గ్రామ సర్పంచ్ చిక్కుడు కల్పన కృష్ణ గ్రామస్తుల ఆధ్వర్యంలో అందించారు.వాటర్ ప్లాంట్ మరమ్మత్తుల నిమిత్తం(45,000) నలభై ఐదు వేల రూపాయలు,ఎల్లమ్మ గుడి నిర్మాణానికి ఇరవై వేల రూపాయలు అందించారు.గ్రామ అభివృద్ధిలో మరియు ప్రజాసేవ,దైవభక్తి కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే వెంకటేశ్వర రెడ్డి కి,వారి కుటుంబ సభ్యులకు ఆ గ్రామ దేవత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారుఈ సందర్భంగా మల్లవరం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని వారు కోరితే ఎప్పుడూ వారి సేవ చేయడానికి ముందు ఉంటానని హామీ ఇచ్చారు.గ్రామ పండుగను అందరూ కలిసికట్టుగా ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, అందరూ కలిసికట్టుగా ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.దాతను గ్రామ ప్రజలు శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిక్కుడు రవీందర్,ఉపసర్పంచ్ పల్లపు శ్రీనివాస్,వార్డు మెంబర్లు బోదాసు శ్రీనివాస్,చేర్యాల స్వామి,నాయకులు చేర్యాల నారాయణ,బోదాసు రమేష్,బియ్య నరేష్,ముల్లా ఆయాలం,తేలు నరేష్,బోడపట్ల పరశురాములు,బోదాసు శేఖర్,పల్లపు సిద్ధమ్మ,బోదాసునాగరాజు దయ్యాల కొండయ్య,బోదాసు శివయ్య,కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాయకులు,బందెలరాజు,బాలరాజు గౌడ్,భాస్కర్,తిరుపతి, ప్రశాంత్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర, పెరుగన్నం పంపిణీ




నేరేడుచర్ల (మన ప్రజాప్రతిని దినపత్రిక )నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు 200 మందికి పులిహోర పెరుగన్నం పంపిణీ చేశారు క్లబ్ సీనియర్ సభ్యులు వల్లూరి శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో వారి తమ్ముడు కీ.శే.వల్లూరి సురేష్ భాగ్యలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా పేదలకు పాదచారులకు ప్రయాణికులకు క్లబ్ ద్వారా పులిహోర,పెరుగన్నం నిత్యం అందిస్తామని ఇటువంటి సేవా కార్యక్రమాలు పేద వర్గాలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని దాతలు అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పేదలకు సహాయం చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, క్లబ్ సీనియర్ సభ్యులు కందిబండ శ్రీనివాసరావు, వల్లూరి శ్రీనివాసరావు, నీలా శ్రీనివాస్, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, రూపావత్ బాలు, బాల వెంకటేశ్వర్లు, బాలేన సైదులు, ఓరుగంటి గణేష్ పాల్గొన్నారు

# ఇందిరమ్మ కాలనీలో అట్టహాసంగా అండర్-19 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల ఏప్రిల్, 19 :యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని ఇందిరమ్మ కాలనీ సర్పంచ్ గడ్డం రచన మధుకర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన అండర్-19 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని 19 ఏళ్ల లోపు యువకుల కోసం ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియా డారు. మొత్తం 6 టీమ్‌లుగా విడిపోయి యువతను ఏకం చేస్తూ, క్రమశిక్షణతో ఆటలు ఆడిపిస్తున్న మాజీద్ కమిటీ సభ్యులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు"యువత కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, కష్టపడి చదువుకుని తమ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలి. చెడు వ్యసనాలకు, ముఖ్యంగా డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి." అని ఆమె హితవు పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్, వార్డు సభ్యులు కొండ భరత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపెల్లి శ్యామ్, నాయకులు సంకరి శ్రీనివాస్, శ్రీపతి రవి, దుబాషి రమేష్, తాటిపాముల ప్రవీణ్ తో పాటు గ్రామ యువకులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.